

## లవర్స్ బీచ్!

ఆకాశానికి చిల్లు పడలేదు. నేలకు పడ్డ చిల్లులోంచే ఆకాశం కనిపిస్తోంది! ఈ చిత్రమైన ప్రదేశం మెక్సికోలో ఉంది. ఇక్కడ అగ్నిపర్వతాల వల్ల ఏర్పడిన మరియేటా దీవుల వరుసలో అనేక గుహలున్నాయి. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఒక బాంబు జారి ఇందులోని దీవిపై పడింది. అంతే... ఆ దీవిలో గుహ ఉండడంతో దానికి రంధ్రం పడి ఇదిగో ఇలా కనిపిస్తున్నది. ఈ గుహలోకి కింద నుంచి సముద్రపు నీరు చొరబడినట్లే పై నుంచి సూర్యకాంతి ప్రవేశిస్తుంది. అక్కడి గమ్మత్తైన వాతావరణాన్ని అనుభూతి చెందడానికి ఎక్కువగా ప్రేమ జంటలు వస్తుంటాయట. అందుకే దీన్ని లవర్స్ బీచ్ అని పిలుస్తుంటారు.